TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 12 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 155 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

విజయవాడ ఉత్సవ్ 2.0: ఏపీ ప్రభుత్వానికి
ప్రధాని మోదీ ప్రశంసల లేఖ

- విజయవాడ ఉత్సవ్ 2.0 నిర్వహణపై ప్రధాని మోదీ హర్షం
- ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ లేఖ
- దసరా ఉత్సవాలతో పాటు అక్టోబర్ 11 నుంచి వేడుకలు
- ఈ ఉత్సవాలు పర్యాటకానికి కొత్త ఊపునిస్తాయని మోదీ ప్రశంస
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం



ప్రభుత్వం మారినా రాష్ట్ర అభివృద్ధిని
ముందుకు తీసుకెళ్తాం..
తమిళనాడులో ప్రధాని మోదీ

రష్యా- అమెరికా డీజిల్ ఒప్పందాన్ని తప్పుబట్టిన జెలెన్స్కీ...
ఉక్రెయిన్‌కు కొత్త అధ్యక్షుడు అవసరమన్న ట్రంప్

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా): రష్యా నుంచి డీజిల్ కొనేందుకు అమెరికా ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా ప్రకటన చేశారు. ఈ విషయంలో సహకరించినందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ ఒప్పందంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రష్యాకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధానికి పెట్టుబడిగా జెలెన్స్కీ అభివర్ణించారు.అయితే, రష్యాతో తాము ఒప్పందం కుదుర్చుకోవడాన్ని జెలెన్స్కీ వ్యతిరేకించడంపై ట్రంప్ కూడా మండిపడ్డారు. ఉక్రెయిన్‌కు జెలెన్స్కీ కాకుండా కొత్త అధ్యక్షుడు కావాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు. రష్యా-అమెరికా మధ్య కుదిరిన డీజిల్ ఒప్పందంపై జెలెన్స్కీ స్పందించారు. తమ దేశంపై రష్యా మరిన్ని దాడులు చేసేందుకు అవకాశం కల్పించేలా ట్రంప్ ఒప్పందం ఉందన్నారు. రష్యా డీజిల్‌పై అమెరికా ఆంక్షలు ఎత్తివేసినందుకు కృతజ్ఞతగా తమ దేశంలోని జపోరిజియాలోని నివాస స్తలాలపై శనివారం రష్యా దాడులు చేసిందన్నారు.

హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే
రేవంత్ సంచలన ఆరోపణ

- గోవాలో రేవంత్ రెడ్డి పర్యటన
- సీఎం ప్రమోద్ సావంత్ లక్ష్యంగా ఆరోపణలు
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు, ప్రాపర్టీ సావంత్ అని విమర్శ
- హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్‌కు మూలం గోవానేనని ఆరోపణ
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపాటు
- గోవాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్న' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోనవుతున్నారని, ప్రమాదకరమైన

మిగతా 2 లో

'ఓట్ల చోరీ'ని ఆపాలి.. రేపు సుప్రీంకోర్టు వరకు 'ఇండియా మార్చ్'..
భయపడకుండా రండి: రాహుల్ గాంధీ

- ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేయనున్న విపక్షాలు
- సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించాలని రాహుల్ గాంధీ పిలుపు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
- సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాసినట్లు తెలిపిన ఖర్గే
- శాంతియుత నిరసనకారులపై దాడులు జరిగాయని రాహుల్ ఆరోపణ

సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై
రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో రూ. 402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రష్యా- అమెరికా డీజిల్ ఒప్పందాన్ని తప్పుబట్టిన జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌కు కొత్త అధ్యక్షుడు అవసరమన్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి

తమ రాజధాని కీవ్ నగరంపై కూడా రష్యా దాడికి పాల్పడిందని జెలెన్‌స్కీ అన్నారు. అయితే, డీజిల్ కొనుగోలులో తమ నిర్ణయాన్ని జెలెన్‌స్కీ వ్యతిరేకించడంపై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఉక్రెయిన్ ప్రజలకు కొత్త అధ్యక్షుడు అవసరం. ఆ అధ్యక్షుడు రష్యాతో ఒప్పందం కుదుర్చుకోగలడు. జెలెన్‌స్కీ అనేక ఒప్పందాలు కుదుర్చుకోవాల్సింది. కానీ, కొన్ని కారణాల వల్ల వాటికి అంగీకరించలేదు. జెలెన్‌స్కీ ప్రపంచానికి సమస్యలు సృష్టించాలనుకుంటున్నాడు.చమురు కొరత వల్ల మా దేశ రైతులకు, పాడి రైతులకు సమస్యలు సృష్టించాలనుకుంటున్నాడు. ఉక్రెయిన్‌కు చెందిన 30 శాతం భూభాగాన్ని ఆ దేశం కోలో?ఫ్పయింది. ఆ ప్రాంతంలో పది లక్షల మందికిపైగా చెల్లాచెదురయ్యారు. అలాగే, రెండు మిలియన్లకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అసలు, ఈ యుద్ధమే ప్రారంభం కాకుండా ఉండాల్సింది. అందుకే, ఉక్రెయిన్‌కు కొత్త అధ్యక్షుడు అవసరం. ఇందుకోసం ఇదే సరైన సమయం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

'ఓట్ల చోరీ'ని ఆపాలి.. రేపు సుప్రీంకోర్టు వరకు 'ఇండియా మార్చ్'..

భయపడకుండా రండి: రాహుల్ గాంధీ

మొదట్టిపేజీ తరువాయి

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా):

ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. ఈ నేపథ్యంలో మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై

రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డిప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శతెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణదేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్యనిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు. తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

తెగిపడిన లిఫ్ట్..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా):

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ బాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి వెళ్లిన ఆయన ఎక్కిన లిఫ్ట్ ఒక్కసారిగా తెగిపడింది. స్వల్ప ఎత్తు నుంచే లిఫ్ట్ పడటంతో మంత్రి సురక్షితంగా బయటపడ్డారు. తెగిపడిన లిఫ్ట్.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదరాూ౹ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ బాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి వెళ్లిన ఆయన ఎక్కిన లిఫ్ట్ ఒక్కసారిగా తెగిపడింది. స్వల్ప ఎత్తు నుంచే లిఫ్ట్ పడటంతో మంత్రి సురక్షితంగా బయటపడ్డారు. దీంతో అక్కడున్నవారు ఊపిరి పీల్చుకున్నారు.

హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే ఆరోపణ

మొదటిపేజీ తరువాయి

మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి. అక్కడి నుంచే దేశంలోని ప్రధాన నగరాలకు మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి" అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. దిశా డైలీ కథనం ప్రకారం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లను కూల్చివేశామని, కానీ గోవా మాత్రం డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మారిందని ఆయన తెలిపారు.గోవా సీఎం ప్రమోద్ సావంత్‌పై విమర్శలు కొనసాగిస్తూ, ఆయన భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గోవా అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, బీజేపీ ప్రభుత్వం స్థానిక ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మండిపడ్డారు.రెండుసార్లు బీజేపీని నమ్మి గోవా ప్రజలు మోసపోయారని రేవంత్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, యువతను కాపాడుకోవాలంటే బీజేపీ అస్తవ్యస్త పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి:

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా):

ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, 'ఓట్ల చోరీ' జరుగుతోందని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. ఈ అంశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఈ మార్చ్‌లో ప్రజలందరూ పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "ఓట్ల చోరీకి ముగింపు పలకాలని, ఎలక్టోరల్ రోల్స్, ఈవీఎంలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశం తరఫున సీజేఐ సూర్యకాంత్‌కు వినతిపత్రం సమర్పిస్తాం" అని రాహుల్ గాంధీ ఆ వీడియోలో తెలిపారు. "భయపడొద్దు. ప్రేమ, సోదరభావం, దేశభక్తితో కలిసి నడుద్దాం. రేపు యావత్ భారతదేశం సుప్రీంకోర్టుకు కదులుతుంది" అని ఆయన అన్నారు.మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా దేశంలో గందరగోళం, భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ తాను, రాహుల్ గాంధీ లేఖలు రాసినట్లు ఖర్గే వెల్లడించారు. సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య సమయం కోరినట్లు తెలిపారు.శనివారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై పోలీసులు, బీజేపీ గూండాలు దాడి చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ వంటి వారు భారత ప్రజల గొంతు నొక్కలేరని, వారి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మార్చ్‌లో యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ బృందాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "ఓట్ల చోరీకి ముగింపు పలకాలని, ఎలక్టోరల్ రోల్స్, ఈవీఎంలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశం తరఫున సీజేఐ సూర్యకాంత్‌కు వినతిపత్రం సమర్పిస్తాం" అని రాహుల్ గాంధీ ఆ వీడియోలో తెలిపారు. "భయపడొద్దు. ప్రేమ, సోదరభావం, దేశభక్తితో కలిసి నడుద్దాం. రేపు యావత్ భారతదేశం సుప్రీంకోర్టుకు కదులుతుంది" అని ఆయన అన్నారు.మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా దేశంలో గందరగోళం, భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ తాను, రాహుల్ గాంధీ లేఖలు రాసినట్లు ఖర్గే వెల్లడించారు. సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య సమయం కోరినట్లు తెలిపారు.శనివారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై పోలీసులు, బీజేపీ గూండాలు దాడి చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ వంటి వారు భారత ప్రజల గొంతు నొక్కలేరని, వారి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మార్చ్‌లో యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ బృందాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆదిలక్ష్మి అలంకరణలో రాజ్యలక్ష్మి అమ్మవారు

గంపలగూడెం తెలంగాణ మంజీరా

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు దసరా ఉత్సవాల సందర్భంగా ఆదివారము నాడు రాజ్యలక్ష్మి అమ్మవారికి ఆదిలక్ష్మి అలంకరణ చేయడమైనదని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. అమ్మవారి అలంకరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విజయవాడ ఉత్సవ్ 2.0: ఏపీ ప్రభుత్వానికి

ప్రధాని మోదీ ప్రశంసల లేఖ

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా): మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0' కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తన అభినందనలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆయన ఒక లేఖ రాశారు. విజయవాడలో ఈ ఉత్సవాలను నిర్వహించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవనంలో విజయవాడకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు కల్పిస్తాయని, పర్యాటక రంగానికి తాజా ఉత్తేజాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ ప్రజలకు, వారి సాంస్కృతిక వారసత్వానికి మధ్య ఉన్న బంధాన్ని ఈ వేడుకలు మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన శు భాకాంక్షలు తెలిపారు.దసరా ఉత్సవాలకు అనుగుణంగా ఇవాళ్టి (అక్టోబర్ 11) నుంచి విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలు ప్రారంభం కానున్నాయి. నగరంలోని మకినేని బసవపున్నయ్య స్టేడియం, పున్నమి ఘాట్ సహా పలు ప్రాంతాలు ఈ ఉత్సవాలకు వేదికలుగా నిలవనున్నాయి. నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడం ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం.ఈ వేడుకలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా జాతీయ సరస్ మేళాను కూడా నిర్వహిస్తున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసే స్టాళ్లు ఈ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆధ్యాత్మిక పర్యాటకంపై దృష్టి పెట్టడంతో పాటు స్థానిక కళాకారులకు మద్దతు ఇవ్వడమే ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ సహా నిర్వాహకులు చెబుతున్నారు. ప్రధాని నుంచి ప్రశంసలు రావడంతో ఈ కార్యక్రమంపై మరింత ఆసక్తి నెలకొంది

ప్రభుత్వం మారినా రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం..

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో ప్రధాని మోదీ

అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా):

తమిళనాడులో ప్రభుత్వం మారినప్పటికీ ఆ రాష్ట్రంపై తన నిబద్ధత మారదని ప్రధాని మోదీ అన్నారు. అంతేకాదు.. తమిళనాడు సీఎం విజయ్‌తో కలిసి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం అన్నారు. ప్రభుత్వం మారినా రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం.. తమిళనాడులో ప్రధాని మోదీ తమిళనాడులో ప్రభుత్వం మారినప్పటికీ ఆ రాష్ట్రంపై తన నిబద్ధత మారదని ప్రధాని మోదీ అన్నారు. అంతేకాదు.. తమిళనాడు సీఎం విజయ్‌తో కలిసి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం అన్నారు. చెన్నైలో పూనమల్లి-వడపళని మార్గంలోని మెట్రో రైలును సీఎం విజయ్‌తో కలిసి ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో రూ.13,000 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రధాని ప్రసంగం చేశారు."ఈరోజు తమిళనాడు చరిత్రలో చారిత్రాత్మక రోజు. రవాణా, పరిశ్రమలు, వ్యాపారం, నిర్మాణం వంటి రంగాల్లో రూ.13,000 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించాం. కొన్ని పనులను ప్రారంభించగా.. ఇంకొన్నింటికి శంకుస్థాపనలు చేశాం. తాము చేపడుతున్న అభివృద్ధి పనులు తమిళనాడు యువతకు పలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి. నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడి సీఎంలు కరుణానిధి, జయలలిత వంటి వారితో కలిసి పని చేశా. అలాగే, ప్రధానిగా ఉన్న సమయంలో జయలలిత, పన్నీర్ సెల్వం, పళనిస్వామి, ఎంకే స్టాలిన్‌లతో కూడా పని చేశా.ప్రభుత్వాలు మారాయి. కానీ, తమిళనాడు అభివృద్ధి, ఇక్కడి ప్రజలకు సేవ చేసే విషయంలో నా దృక్పథం మాత్రం మారలేదు. నేను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వారి ఆలోచనలు, ఆకాంక్షలు ఎలా ఉంటాయో ఆలోచించా. అందుకే ప్రధాని అయిన తర్వాత వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నా. ప్రతి రాష్ట్రం తమ సొంత లక్ష్యాలను సాధించుకోవాలి" అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం విజయ్‌తోపాటు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కూడా పాల్గొన్నారు. మెట్రో రైలులో ప్రయాణించిన సందర్భంగా మోదీ రైలు టిక్కెట్ కొనుగోలు చేయడం విశేషం.

ముత్తంగిలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ పండుగ సంబరాలు.

ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రాజేష్ ఆధ్వర్యంలో

పటాన్చెరు /తెలంగాణ మంజీరా :

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం ముత్తంగి డివిజన్లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకున్నారు, పసుపు కుంకుమలతో గౌరమ్మను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ ఘనంగా వేడుకలు సాగాయి, ఈ సందర్భంలో ప్రధాని ఉపాధ్యాయుడు సిహెచ్ రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సోదరీమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా నేటి సమాజానికి తెలంగాణ ప్రాముఖ్యత పండుగల విశిష్టత తెలిపే విధంగా బతుకమ్మ అందరూ జరుపుకోవాలని సూచించారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేటలోని సప్తప్రాకారాయుత శ్రీ దుర్గాభవానీమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరీగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు ఘోషిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రార్థనలు చేశారు. ఈ ఆలయం సప్త ప్రాకారాలతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి దుర్గాభవానీమాత విగ్రహం ఒకే రాతితో చేసినది, సుమారు 15 అడుగుల ఎత్తు ఉండి ప్రపంచంలోని అతిపెద్ద దుర్గామాత విగ్రహాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆలయం శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధీనంలో ఉంది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రులు, వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయి. భక్తులకు అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు కూడా చేస్తారు. నవరాత్రుల్లో ప్రతి రోజు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరీ అలంకరణతో ఉత్సవాలు ప్రారంభం కావడం ఆధ్యాత్మికంగా ప్రత్యేకం. భక్తులు అమ్మవారి కృపను కోరుతూ ఆలయానికి వస్తున్నారు. ఉత్సవాలు ప్రారంబమయ్యాయి.

మహనీయుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు

కులం, మతంతో సంబంధం వద్దు.. రాజ్యంలోని ప్రజల బాగోగులు, రాజ్య భద్రత

ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు చత్రపతి శివాజీ

బైపాస్ రోర్డులో చత్రపతి విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాజ్య భద్రతకు ప్రాధాన్యమిచ్చిన గొప్ప ప్రజా నాయకుడు శివాజీ అని పేర్కొన్నారు. శివాజీ చరిత్రను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించి ప్రచారం చేస్తోందని ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లింలు కూడా ఉన్నారని, దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి ముస్లిం అధికారులు ఉన్నత స్థాయిలో పనిచేశారని ఆయన తెలిపారు. కులమతాలకు అతీతంగా తన రాజ్యంలోని ప్రజల బాగోగుల కోసం శివాజీ కృషి చేశారని అన్నారు. గొప్ప వీరుడైన శివాజీ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో పాలన సాగించారని పేర్కొన్నారు. ఒక రాజుగా ముస్లిం పాలకులతో యుద్ధాలు చేశారే తప్ప, ముస్లిం ప్రజలపై దాడులు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలకు మతపరమైన అర్థాలు ఆపాదించడం సరికాదని, యువతకు శివాజీ మహారాజ్ చరిత్రను అధ్యయనం చేసి, ఆయన వీరత్వం, పాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను తెలుసుకోవాలని సూచించారు.

సభ్యత్వాలు కేవైసీ, షీ లీప్ యాప్ లో నమోదు చేయాలి

కోహీర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నేల తల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ మండల సమాఖ్యలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ చైర్మెన్ డి. చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫామ్ ఎపిఎం. శివకుమార్ సార్ మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యూసర్ సంఘాల సభ్యత్వాలు అన్ని సంఘాలు ఈ కేవైసి చేసి, షి లీప్ యాప్ లో నమోదు చేసుకొని, ఉత్పత్తులు వ్యాపారాలు పెంపొందించుకోవాలని వివరించారు. ఆగ్రో కంపెనీ గోదాంలు నిర్మాణాలు త్వరలో పూర్తి చేయాలని, అకౌంటెంట్ ను నియమించుకొని, మండలంలో జీవనోపాధి సర్వీస్ సెంటర్ ఖానాపూర్ లో ప్రారంబించాలని, అందుకు ప్రత్యేక సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ఖానాపూర్, మాచిరెడ్డి పల్లి, సజ్జపూర్, బదేంపేట లో నిర్వహించడం జరుగు తుందన్నారు. పుస్తక నిర్వహణ చేసి ఆడిట్ జరిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం, సి సి లు, క్లస్టర్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో దాండియా ఉత్సవం

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని గౌతమ్ నగర్‌లో ఉన్న క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన దాండియా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ సతీమణి మాద్రి తన్విశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన్విశ్రీ మాట్లాడుతూ,ట ఇలాంటి సాంస్కృతిక వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యతాభావాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆరే దిక్సూచి

జనగామ జిల్లా ఏర్పాటు ఘనత కేసీఆర్‌దే

జనగామను కరువు నుంచి సస్యశ్యామలం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది

అభివృద్ధిని విస్మరించి ప్రజల ఆస్తులను లాక్కునే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శలు

జనగామ జిల్లా దశాబ్ది ఉత్సవాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ, అక్టోబర్ 11 (తెలంగాణ మంజీరా):

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే దిక్సూచి అని, జనగామ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతంగా పేరొందిన జనగామను సాగునీటితో సస్యశ్యామలం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆదివారం జనగామ జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన జిల్లా దశాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. జనగామ పట్టణంలోని చంపక్‌హిల్స్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.20 కోట్లతో నిర్మించిన మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేసిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. జిల్లాల ఏర్పాటుతో ప్రజల ఆస్తుల విలువలు పెరిగితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ ఆస్తులను లాక్కునే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరిచి, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు.జనగామ జిల్లా సాధన కోసం అనేక ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించామని గుర్తుచేశారు. జిల్లా ఏర్పాటు కోసం కేసీఆర్‌తో పోరాడి సాధించుకున్నామని పేర్కొన్నారు. జనగామ జిల్లా ఏర్పాటును అడ్డుకునేందుకు కడియం శ్రీహరి అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయినప్పటికీ కేసీఆర్ ప్రత్యేక చొరవతో జనగామ జిల్లా ఆవిర్భవించిందన్నారు. జిల్లా సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు జనగామ ప్రాంతాన్ని ఎడారితో పోల్చేవారని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించి వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశామని తెలిపారు. ఒకప్పుడు కరువుతో అల్లాడిన ఈ ప్రాంతం వరి సాగులో అగ్రస్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి, మెడికల్ కళాశాల, బతుకమ్మ కుంట మినీ ట్యాంక్‌బండ్ వంటి అభివృద్ధి పనులు కేసీఆర్ హయాంలోనే చేపట్టినట్లు వివరించారు.పాలకుర్తిలోని వల్మిడి రామాలయం, సోమేశ్వర ఆలయం, పోతన ఆడిటోరియం, సోమనాథుని కళాపీఠం, లింగాలఘనపూర్ మండలంలోని జీడికల్ ఆలయం, బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గుట్ట, చిల్పూర్ మండలంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి పట్టణాభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.జనగామ జిల్లాలో ఇంకా అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని, రాబోయే రెండేళ్లలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఎర్రబెల్లి ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జనగామ జిల్లా రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లా సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో పాటు జిల్లా, మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో 45వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ బాలుర క్రీడలు ప్రారంభం

క్రీడలను ప్రారంభించిన రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్

తూప్రాన్, అక్టోబర్ 11. తెలంగాణ మంజీరా ప్రతినిధి:

మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో 45వ తెలంగాణ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ బాలుర క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ ముఖ్యంగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని, పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రవీందర్ గౌడ్ హాజరయ్యారు. రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ ఐలయ్యతో పాటు మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మృతిచెందిన రైతు కుటుంబానికి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం

రామాయంపేట,అక్టోబర్,11. తెలంగాణ మంజీరా ప్రతినిధి:

మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందిన విషయం తెలుసుకున్న కంఠరెడ్డి తిరుపతిరెడ్డి స్పందించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. రైతు కుటుంబానికి కష్టకాలంలో సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బక్కయ్యగారి రమణ, వగ్గు వంశీసాగర్, మాజీ ఎంపీటీసీ శ్రీను, మాజీ ఉపసర్పంచి గంగాధర్, ఏళ్లగారి చిన్నరాజు, పాపయ్యగారి నర్సింలు, భూమా రమేష్, చాకలి నాగరాజు, ఏళ్లగారి పెద్దరాజు, రాగి ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యుడు మద్దూరి స్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో 422వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం

బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో గ్రామ వీధుల పరిశుభ్రతకు చర్యలు

తూప్రాన్, అక్టోబర్ 11: తెలంగాణ మంజీరా ప్రతినిధి:

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 422వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం 3వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, చీపుర్లతో సీసీ రోడ్లను శుభ్రపరిచారు. బతుకమ్మ, దసరా పండుగలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నట్లు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. పండుగల సందర్భంగా గ్రామానికి వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తీసుకోచ్చిన కరువ్..!

మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాలంలో కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తెచ్చిన కరువని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావు అన్నారు. 1983లో ఎన్టీఆర్‌కు ఏ చేత్తోనైతే దరఖాస్తు ఇచ్చారో, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అదే చేత్తో సంతకం పెట్టి సిద్దిపేట జిల్లాను సాకారం చేసిన ఘనత కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి మూడేళ్ల పాలనలో సిద్దిపేటకు చేసిందేమీ లేదని, ప్రాజెక్టులను రద్దు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. 95 శాతం పూర్తయిన సిద్దిపేట 1000 పడకల ఆసుపత్రిని ప్రారంభించాలని కోరారు. కృష్ణా, గోదావరిల్లో పుష్కలంగా నీళ్లున్నా కాళేశ్వరం, కల్వకుర్తి, దేవాదుల మోటార్లు 24 గంటలు నడపకుండా పంటలను ఎండబెట్టినందుకు రేవంత్ రెడ్డి బేషరతుగా తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. కొమురవెల్లి మల్లన్నపై ఒట్టేసి రైతు రుణమాఫీ చేస్తానని మోసం చేశారు.. ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే 22 వేల మందికి మాఫీ అయితే, 24 వేల మందికి మొండిచేయి చూపించారు. నా కన్ను ఎంత ముఖ్యమో సిద్దిపేట ప్రజల కళ్లు అంతే ముఖ్యమని భావించి ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని తీసుకొచ్చాం.. ఇప్పటివరకు 2 లక్షల మందికి పరీక్షలు చేసి, 20 వేల మందికి రూపాయి ఖర్చు లేకుండా ఉచిత ఆపరేషన్లు చేశామని తెలిపారు. నాడు తెలంగాణ ఉద్యమానికి, కొత్త జిల్లాల ఏర్పాటుకు సిద్దిపేటనే వేదికైంది.. రేపు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కూడా ఈ గడ్డ నుంచే ఉద్యమం మొదలవుతుందని కోరారు. సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన మూడు రోజుల దశాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభ వేల మంది జనసందోహంతో జనసంద్రంగా మారింది. ఈ సభకు బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సభా వేదికపై తెలంగాణ ప్రదాత కేసీఆర్ చిత్రపటానికి గోదావరి జలాలతో ప్రజాప్రతినిధులు ఘనంగా జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డి, గజ్వేల్ ఇన్‌చార్జ్ ప్రతాప్ రెడ్డి, తొలి జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, ఎర్రోళ్ల శ్రీనివాస్, బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యేలు ఒడితెల సతీష్ బాబు తదితరుల సమక్షంలో హరీశ్ రావు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై లక్ష్యం... బిఆర్ఎస్‌కే సాధ్యం

-ప్రజా సంక్షేమానికి పథకాలు అమలు చేయాలి-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. అభివృద్ధి జరుగాలంటే బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డులో కౌన్సిలర్ జలేందర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న యూజీడీ పనులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వార్డుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అయితే, ఆ నిధుల్లో కేవలం రూ.22 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయని, మిగిలిన నిధులను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. పట్టణ అభివృద్ధి కోసం గతంలో మంజూరైన మిగిలిన నిధులను తిరిగి మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, కాసాల బుచ్చిరెడ్డి, నాగరాజు గౌడ్, పల్లె సంజీవరావు, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, దశరథ్ రెడ్డి, జాఫర్, సురేష్, నాయికోటి నవీన్, శ్రీకాంత్, వార్డు సభ్యుడు జీవీ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

ఖాళీ ఇళ్లలో చోరీల నివారణకు ప్రత్యేక పోలీస్ గస్తీ

ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్, అక్టోబర్, 11. తెలంగాణ మంజీరా ప్రతినిధి:

దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. పండుగ సందర్భంగా నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ గస్తీని ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇళ్ల నుంచి బయటకు వెళ్లే ముందు తలుపులు, కిటికీలకు పటిష్టమైన తాళాలు వేయాలని, వెనుక తలుపులు, బాల్కనీలను కూడా తనిఖీ చేసుకోవాలని సూచించారు. బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని కోరారు. ఎక్కువ రోజుల పాటు ఇంట్లో ఎవరూ ఉండని పక్షంలో నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వడంతో పాటు, స్థానిక పోలీస్ స్టేషన్‌కు కూడా తెలియజేయాలని సూచించారు. ఇంట్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, భద్రతా అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. తాము ఊరికి వెళ్తున్న విషయం, ఇంట్లో ఎవరూ లేని వివరాలను సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని హెచ్చరించారు. ఇంటి తాళాలను బయట కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదని సూచించారు. అలాగే ఇంటి నుంచి బయలుదేరే ముందు అవసరం లేని విద్యుత్ పరికరాలను నిలిపివేయాలని, గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్‌ను మూసివేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, కార్లను సురక్షిత ప్రదేశాల్లో పార్కింగ్ చేసి, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.